8 నుంచి జాతీయస్థాయి నాటిక పోటీలు

ప్రజాశక్తి - వీరవాసరం

ఈ నెల 8 నుండి తోలేరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కళాపరిషత్ ఆధ్వర్యంలో 20వ జాతీయస్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆ కళాపరిషత్ అధ్యక్షులు చవ్వాకుల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు రోజులపాటు డాక్టర్ యిర్రింకి సూర్యారావు కళాప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీల్లో 9న చైతన్య కళాభారతి కరీంనగర్ వారి స్వప్నం రాల్చిన అమృతం, ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్, 10న తెలుగు కళాసమితి విశాఖ పట్నం వారి నిశ్శబ్దమా నీ ఖరీదెంత, సద్గురు కళా నిలయం గుంటూరు వారి కమనీయం, 11న అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇంద్రప్రస్థ, నటీనట సంక్షేమ సమాఖ్య పాలకొల్లు వారి అనుహ్యం అనే నాటికలు ప్రదర్శిస్తారని వివరించారు. 12వ తేదీన బహుమతి ప్రదానోత్సవం, ముగింపు సభ ఉంటుందని తెలిపారు.

చంద్రన్న బీ(ధీ)మా ఏదీ..?

- ఆరు నెలలైనా అమల్లోకి రాని చంద్రన్న బీమా పథకం
- గత మార్చి నుంచి ప్రమాద, సాధారణ మరణాలకు అందని బీమా
- రెండు జిల్లాల్లో దాదాపు రెండు వేలకుపైగా బాధిత కుటుంబాలు ఎదురుచూపు
- ప్రమాద బీమా రూ.పది లక్షలు, సాధారణ మరణాలకు రూ.5 లక్షలు అంటూ కూటమి హామీ
- సచివాలయాల చుట్టూ బాధిత కుటుంబాలు ప్రదక్షిణలు
- పేదలకు అత్యంత ముఖ్యమైన పథకం నిర్లక్ష్యంపై విమర్శలు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సామాన్య కుటుంబాలకు అండగా ఉండాల్సిన చంద్రన్న బీమా అమలుకి నోచుకోని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైనా పేద కుటుంబాలకు అండగా నిలిచే చంద్రన్న బీమా అమలుపై కూటమి సర్కార్ నోరు మెదపడం లేదు. దీంతో ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వేలాది కుటుంబాలు చంద్రన్న బీమా కోసం గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి దాపురించింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలూ రాలేదని సచివాలయ అధికారులు ఇస్తున్న సమాధానంతో బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇంటి పెద్దదిక్కు 50 ఏళ్లలోపు మరణిస్తే సాధారణ మరణాలకు రూ.రెండు లక్షలు, ప్రమాదంలో మృతి చెందితే రూ.ఐదు లక్షలు ఇచ్చేలా చంద్రన్న బీమా అమలు జరిగింది. ఈ పథకంపై అప్పట్లో జనాల నుంచి మంచి ఆదరణ సైతం లభించింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. వైసిపి ప్రభుత్వం సైతం పేరు మార్చి వైఎస్ఆర్ బీమా పేరుతో ఈ పథకాన్ని కొనసాగించింది. అయితే సాధారణ మరణాలకు రూ.లక్ష మాత్రమే ఇచ్చింది. ప్రమాద మరణాలకు మాత్రం రూ.ఐదు లక్షల చొప్పున అందించేవారు. గ్రామ సచివాలయాల్లో దీనికి సంబంధించిన ప్రక్రియ కొనసాగేది. తాము అధికారంలోకి వస్తే చంద్రన్న బీమా పథకాన్ని మళ్లీ అమల్లోకి తెస్తామని, సాధారణ మరణాలకు రూ.ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు రూ.పది లక్షలు చొప్పున ఇస్తామని టిడిపి కూటమి తమ ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టింది. ఇంటి పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు ఇది మరింత అండగా ఉంటుందని అంతా భావించారు. మార్చి 16న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన ఏఒక్క కుటుంబానికీ బీమా అందని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రన్న బీమా అమల్లోకి వస్తుందని ఆశించగా నిరాశే ఎదురైంది.

ఏడాదికి దాదాపు రూ.3 వేల మరణాలు బీమా పరిధిలోకి..

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఏడాదికి దాదాపుగా మూడు వేల మరణాల వరకూ బీమా పరిధిలోకి వస్తున్నాయి. గత ఐదేళ్లలో బీమా సొమ్ములు అందించిన వివరాలను పరిశీలిస్తే తేటతెల్లమవుతోంది. జిల్లాల విభజన జరిగిన తర్వాత 2021-22లో ఏలూరు జిల్లాలో సాధారణ మరణాలు 1,692 ఉండగా, ప్రమాద మరణాలు 215 ఉన్నాయి. వైఎస్ఆర్ బీమా కింద 1,550 కుటుంబాలకు సొమ్ము అందింది. 2022-23లో సాధారణ మరణాలు 1,467 ఉండగా, ప్రమాద మృతులు 181 మంది ఉన్నారు. 1,610 కుటుంబాలకు బీమా సొమ్ము అందింది. 2023-24లో సాధారణ మరణాలు 1,492 ఉండగా, ప్రమాద మరణాలు 196గా నమోదయ్యాయి. బీమా సొమ్ము అందుకున్న కుటుంబాలు 1,149 ఉన్నాయి. పశ్చిమలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గత జాబితాల ప్రకారం చూస్తే ఏడాదికి రెండు జిల్లాల్లో దాదాపుగా మూడు వేల మరణాలు బీమా పరిధిలోకి వచ్చినట్లు తెలుస్తోంది. లెక్కల ప్రకారం నెలకు 250 మంది వరకూ సాధారణ, ప్రమాదవశాత్తు మరణిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. మార్చి నుంచి నవంబర్ వరకూ తొమ్మిది నెలల్లో సరాసరిన 2,250 మంది మరణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ఏఒక్క కుటుంబానికీ చంద్రన్న బీమా అందలేదు. చంద్రన్న బీమా ఆన్‌లైన్ ప్రక్రియను కూడా ప్రభుత్వం ప్రారంభించ లేదు. ఎన్నో పేద కుటుంబాలు ఇంటి పెద్దను కోల్పోయి దిక్కులేక విలవిల్లాడుతున్నాయి. వైద్యఖర్చుల కింద చేసిన అప్పులు వెంటాడుతున్నాయి. ఆదాయం లేక, అప్పుల బాధ తట్టుకోలేక ఎన్నో కుటుంబాలు నలిగిపోతున్నాయి. చంద్రన్న బీమా సామాన్య ప్రజానీకానికి అత్యంత అవసరమైన పథకం. అలాంటి పథకం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేయాలనే డిమాండ్ పెద్దఎత్తున వినిపిస్తోంది.

స్వచ్ఛంద రక్త సేకరణకు కార్యాచరణ

- ప్రతి నెలా రెండు శాఖలు రక్తదానం చేసేలా ప్రణాళిక
- నెలలో మొదటి, మూడో శుక్రవారాల్లో ప్రత్యేక క్యాంపులు
- జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ ద్వారా రక్త సేకరణకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాట్లను పరిశీలించి, రక్తదానం చేస్తున్న ఉద్యోగులు ఏయే విభాగాలకు చెందినవారో అడిగి తెలుసుకున్నారు. రక్తదానం చేసిన వారికి స్వయంగా సర్టిఫికెట్లు, ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు ఒక ప్రత్యేక కార్యాచరణ ద్వారా రక్త సేకరణ ప్రారంభించామన్నారు. ఇటీవల భీమవరం కేంద్రంగా అధునాతన పరికరాలతో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేశారని తెలిపారు. దాతల నుండి సేకరించిన రక్తాన్ని బ్లడ్‌బ్యాంక్‌లో నిల్వచేసి అవసరమైన ప్రభుత్వాసుపత్రులకు రక్తాన్ని అందజేస్తామన్నారు. రక్తం ఇవ్వడం వల్ల లాభమేగాని ఏ విధమైన నష్టం లేదని, తాను కూడా చాలాసార్లు రక్తదానం చేశానని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి రక్తం ఇవ్వడానికి ఎటువంటి ఇబ్బందీ లేదని, రక్తం ఇవ్వడం ద్వారా కొత్త సెల్స్ పుట్టుకొస్తాయని వైద్యులు చెబుతున్నారని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రతి నెలా మొదటి, మూడో శుక్రవారాల్లో రెండు శాఖల సిబ్బంది ద్వారా స్వచ్ఛంద రక్త సేకరణకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ ఎం.శివ రామభద్రరాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ బి.భానునాయక్, జిల్లా కలెక్టరేట్ పరిపాలనాధికారి హెచ్ఎన్‌సి.శేఖర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రతినిధులు జె.కళ్యాణ్‌కుమార్, కె.అమర్‌నాథ్, ఆడబాల శివతేజ, కె.ప్రసాద్, రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ గోపిశెట్టి కృష్ణారావు, కోఆర్డినేటర్ శీలం మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

నెలాఖరుకు నూరుశాతం నిర్మాణాలు పూర్తి చేయాలి
గృహ నిర్మాణాల సమీక్షలో కలెక్టర్ నాగరాణి

డిసెంబర్ నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లో నూరు శాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. పేదల ఇళ్ల నిర్మాణాలపై జిల్లాలోని హౌసింగ్ డిఇలు, ఎఇలతో శుక్రవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 3,159 ఇళ్లకుగాను 1,737 మాత్రమే నిర్మాణం పూర్తి చేశారని, ఇంకా పూర్తి చేయాల్సిన 1,422 ఇళ్ల నిర్మాణాన్ని డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాలవారీగా లక్ష్యం, సాధనపై సమీక్షించి లక్ష్యసాధనలో వెనకబడిన మండలాల అధికారులను మందలించారు. హౌసింగ్ అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి లబ్ధిదారులను ప్రోత్సహించి గృహనిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. భీమవరం అర్బన్‌లో 193 ఇళ్ల లక్ష్యానికిగాను కేవలం 31 ఇళ్లను మాత్రమే పూర్తి చేయడంపై సంబంధిత ఎఇపై అసహనం వ్యక్తం చేశారు. శ్లాబ్ పూర్తయ్యి ప్లాస్టింగ్ పని మిగిలి ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న పది రోజుల్లో 90 శాతాన్ని, నెలాఖరు నాటికి నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా గృహనిర్మాణ శాఖాధికారి జి.పిచ్చయ్య ఉన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా గుర్తించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతిబాబు

ప్రజాశక్తి - భీమవరం

సమాజంలో మతం మారినా కుల వివక్ష అంటరానితనం పోదని, దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగానే గుర్తించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. క్రాంతిబాబు మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకొచ్చిన బిజెపి ప్రభుత్వం తన మతోన్మాద విధానాలను శరవేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేలా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ హక్కులను కాలరాసేలా చట్టాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దళితుల చట్టాలను, హక్కులను రద్దు చేయాలనే ఉద్దేశంతో ఉన్నారని ఆరోపించారు. దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. మతం మారినంత మాత్రాన సామాజిక అంతరాలు మారవుగా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు సామాజిక వివక్ష, అంటరానితనం ఆధారంగా ఉంటాయని, కుల నిర్మూలన జరిగినప్పుడే రిజర్వేషన్లు రద్దు చేయొచ్చని అన్నారు. దళిత మహాసభ, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి గురుప్రసాద్, గంటా సుందర్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలపై దళితులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కటికితల రాజారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై నేటికీ కుల దురాహంకార హత్యలు, అత్యాచారాలు సాగుతున్నాయన్నారు. రక్షణగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, రాజ్యాంగ హక్కులను దళితులకు దూరం చేసే ప్రయత్నం బిజెపి, పాలకపక్షాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలని బిజెపి చూస్తుందని, రిజర్వేషన్లను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగానే గుర్తించాలని ప్రభుత్వాలపై పోరాడాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లిపూడి ఆంజనేయులు, ఎపి బహుజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కోనా జోసెఫ్, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠరావు, రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాతల జేమ్స్, జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్, బుంగా ఆదాము, నాయకులు ఇంజేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతిబాబు

అసమానతలు లేని సమాజమే అంబేద్కర్ ధ్యేయం

వర్ధంతి వేడుకల్లో కలెక్టర్ సిహెచ్.నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహావ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగారాణి అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, త్యాగాలు భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి, స్థానిక అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మనమంతా ముందుకు పయనించినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళి అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శనీయమని, శక్తివంతమైన భారతదేశంగా తీర్చిదిద్దిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన గొప్పనాయకుడని అన్నారు. మహిళలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందినట్లని భావించిన ఆదర్శమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్ఒ బి.శివనారాయణరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.శోభారాణి, డిఎంహెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వర రావు, డిపిఆర్ఒ టి.నాగేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ బి.భానునాయక్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి బి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహశీల్దార్ రావి రాంబాబు, కలెక్టరేట్ సిబ్బంది, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఎస్‌సి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

హోం గార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి

ఘనంగా 62వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

హోంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి అన్నారు. హోం గార్డుల 62వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌పికి హోం గార్డులు గౌరవ వందనం సమర్పించి సాదరంగా ఆహ్వానించారు. తొలుత ఎస్‌పి దర్బార్ నిర్వహించి హోంగార్డు వద్ద నుండి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో హోం గార్డుల సేవలు ప్రశంసనీయమన్నారు. హోం గార్డుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హోం గార్డుల పిల్లలకు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ, హెల్త్ కార్డులు జారీ, రేషన్ కార్డులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా విధుల నిమిత్తం బందోబస్తుకు వేరే జిల్లాలకు వెళ్లేటప్పుడు బస్సు లేదా ట్రైన్ వారెంట్స్ మంజూరు చేయాలని కోరారన్నారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు హోం గార్డులకు ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎఎస్‌పి వి.భీమారావు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్‌పి ఎంవివి.సత్యనారాయణ, తాడేపల్లిగూడెం డిఎస్‌పి డి.విశ్వనాథ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ వి.పుల్లారావు, డిసిఆర్‌బి సిఐ డి.వెంకటేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేస్తున్న జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి

నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ డే

సమగ్ర శిక్షాభియాన్ జిల్లా అధికారి శ్యాంసుందర్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లాలోని 1347 ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ డే నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్షాభియాన్ జిల్లా అధికారి శ్యాంసుందర్ తెలిపారు. పట్టణంలోని రాజులపేట వద్ద ఉన్న తన కార్యాలయంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ డే నిర్వహిస్తామని, దీంతో విద్యార్థులు ఇంటి వద్ద, పాఠశాల వద్ద వారి నడవడిక ఎలా ఉందో ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు చర్చిస్తారని చెప్పారు. వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి మానసిక స్థితి అంచనా వేసి, వారికి ఏ గైడెన్స అవసరమో గుర్తిస్తారని వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.

మనబడి-మన భవిష్యత్తు పనులు పూర్తి చేస్తాం

గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పేరుతో చేపట్టిన పాఠశాల అభివృద్ధి నిర్మాణాలు ఆగిపోయిన వాటిని ఈ ప్రభుత్వం మనబడి-మన భవిష్యత్తు పేరుతో త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 737 పాఠశాలల్లో నిర్మాణాలు జరిగాయని, దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. కొన్నింటికి పెయింటింగ్స్ పూర్తి కాలేదని, మరికొన్నింటికి తలుపులు, కిటికీలు బిగించాల్సి ఉందని, వాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

అన్ని రంగాల ప్రగతికి ఎఐ దోహదం

అంతర్జాతీయ సదస్సులో నిపుణులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

సమాజంలో అన్ని రంగాల ప్రగతికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) దోహదపడుతుందని పలువురు నిపుణులు అన్నారు. స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అల్గారిథమ్స్ ఇన్ అడ్వాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఐసిఎఎఎఐ-2024) పేరిట నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం సాయంత్రం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జనరల్ చైర్స్, సిఎస్ఇ హెడ్ డాక్టర్ బిహెచ్‌విఎస్.రామకృష్ణంరాజు, డీన్ అకడమిక్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎన్ఐటి రాయపూర్ సిఎస్‌సి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్‌సింగ్ మాట్లాడుతూ ఎఐ టెక్నాలజీతో అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణం కూడా జరుగుతున్నాయన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడ పర్యటించినా భాషా సమస్య తలెత్తకుండా ఎఐతో ఏ భాషలోనైనా అనుసంధానం చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి మనిషి జీవన ప్రగతిలో ఎఐ ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఎన్ఐటి వరంగల్ సిఎస్‌సి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కెవి.కాదంబరి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు, కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు మాట్లాడుతూ ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు అంతర్జాతీయ నిపుణులతో నిర్వహించి కళాశాలకే మంచి ఖ్యాతి తీసుకొచ్చారని ప్రశంసించారు. అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ ఆర్ఎన్‌వి.జగన్మోహన్, కోకన్వీనర్ సిఎస్‌సి అసిస్టెంట్ ప్రొఫెసర్ టివికెపి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్‌సి హెడ్ డాక్టర్ బిహెచ్‌విఎస్.రామకృష్ణంరాజు, డీన్ అకడమిక్స్ డాక్టర్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులో మలేషియా యుఎస్ఎతోపాటు పలు దేశాల నుండి ప్రతినిధులు సదస్సులో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సదస్సులో అనేక అంశాలపై జరిగిన చర్చలు పరిశోధకులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌సి డిపార్టుమెంట్‌కు చెందిన డాక్టర్ ఆర్.శివశంకర్ బృందం సైబర్ సెక్యూరిటీ, ఐఒటి అండ్ బ్లాక్ చైన్‌పై రూపొందించిన పరిశోధనాత్మక పత్రానికి బెస్ట్ పేపర్ అవార్డు అందించారు. ఈ బృందంలో డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ జి.మహేష్, డాక్టర్ సిహెచ్.రవి స్వరూప్, కెవిఎస్ఆర్.మూర్తి ఉన్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌సి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డిఎన్ఎస్‌బి.కవితకు డేటాసైన్స్‌పై సమర్పించిన పరిశోధనా పత్రానికి బెస్ట్ పేపర్ అవార్డు లభించింది. డాక్టర్ కె.సురేష్‌బాబు ఎఐఎంఎల్‌పై రూపొందించిన పరిశోధనా పత్రానికి బెస్ట్ పేపర్ అవార్డు లభించింది. బెస్ట్ పేపర్ అవార్డు గ్రహీతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.

ప్రశంసా పత్రం అందజేస్తున్న డాక్టర్ ప్రదీప్ సింగ్

ధాన్యం అమ్మకంలో రైతులకు స్వేచ్ఛ : జెసి

ప్రజాశక్తి - పాలకోడేరు

ధాన్యం అమ్మకంలో రైతుకే పూర్తి స్వేచ్ఛ కల్పించామని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శృంగవృక్షం ఎస్‌విఎస్ రైసుమిల్లును ఆయన తనిఖీ చేశారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులతో మాట్లాడారు. ధాన్యం తూకం తూసే మిషన్లు పరిశీలించి ఒక బస్తాను వేసి తూకం చూశారు. కొంత ధాన్యం వేసి తేమశాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైసుమిల్లు రిజిస్టర్లు, కంప్యూటర్ డేటాను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కాలయాపన చేయకుండా అన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి ధాన్యం అమ్ముకుని మోసపోవద్దని, గిట్టుబాటు ధర పొందుడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

జిల్లాలో బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమ నిల్వలపై తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి ఫిర్యాదు వచ్చినా వెనువెంటనే విచారణ చేసి ఒక గంటలోపు పరిష్కరించాలన్నారు. ప్రజాపంపిణీ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ, బియ్యం అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, ధాన్యం కొనుగోలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీల వంటి అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన స్థానిక కలెక్టరేట్‌లో సమీక్షించారు. చెక్ పోస్టుల వద్ద నిఘాను మరింత పెంచాలన్నారు. కార్యక్రమంలో డిఎస్ఒ ఎన్.సరోజ, ఎఎస్ఒ ఎం.రవిశంకర్, సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జెసి రాహుల్ కుమార్ రెడ్డి

ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు స్పందించండి : కలెక్టర్

భీమవరం : వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కృష్ణాజిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు జిల్లా రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ విసి, ఎండి జి.వీరపాండ్యన్ కృష్ణాజిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనంతరం కలెక్టర్ నాగరాణి జిల్లా రైస్ మిల్లర్స్ యాజమాన్యాలతో సమావేశమై వాతావరణంలో ప్రతికూల మార్పుల కారణంగా కృష్ణా జిల్లా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రతి రైస్ మిల్లు నుంచి వాహనాలు, గన్నీ బ్యాగ్‌లు, హమాలీలను కృష్ణ జిల్లాకు పంపించి కొనుగోలు చేయాలని కోరారు. ఆ జిల్లాలో ఒక్కసారిగా పంట కోతలతో పెద్ద మొత్తంలో ధాన్యం పోగుబడిన కారణంగా ఇటువంటి పరిస్థితులు తలెత్తాయని తెలిపారు. మన జిల్లాలోని రైస్ మిల్లర్స్ యాజమాన్యాలు సహృదయంతో అర్థం చేసుకుని కృష్ణా జిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు సహకరించాలన్నారు. జిల్లాలో 31,152 మంది రైతుల నుండి ఇప్పటివరకు 2,02,800 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, వీటి నిమిత్తం రూ.454 కోట్లు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డిఎస్ఒ ఎన్.సరోజ, ఎఎస్ఒ శివశంకర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీరామరాజు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు వాయిదా

13వ తేదీ నుంచి ప్రారంభం

ప్రజాశక్తి - గణపవరం

ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన రెవెన్యూ సదస్సులు 13వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తహశీల్దార్ వై.అప్పారావు శుక్రవారం తెలిపారు. 13న వెంకటరాజపురం పంచాయతీ వద్ద ఉదయం 9 గంటలకు జరుగుతుందని చెప్పారు. 16న కొమర్రు, గ్రామ సచివాలయం వద్ద, డి.కొమమల్లి పంచాయతీ వద్ద జరుగుతుందన్నారు. 17న కేశవరం, మొయ్యేరు పంచాయతీ వద్ద, 18న పిప్పర, ముప్పర్తిపాడులో గ్రామ సచివాలయం వద్ద, 19న కొత్తపల్లి, వరదరాజపురంలో గ్రామ సచివాలయం, పంచాయతీ వద్ద జరుగుతాయన్నారు. 20న అర్ధవరం, సిహెచ్.అగ్రహారం సచివాలయం వద్ద, 21న గణపవరం సచివాలయం, చిన రామచంద్రపురంలో మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయం వద్ద, 23న సరిపల్లి, జల్లికాకినాడలో పంచాయతీ, సచివాలయం వద్ద, 27న కొమ్మర, వెలగపల్లిలో ఉదయం 9 గంటలకు పంచాయతీ సచివాలయం, 28న వల్లూరు, వీరేశ్వరపురం, వాకపల్లిలో పంచాయతీ, సచివాలయం వద్ద, 30న కాశీపాడు, ఎస్.కొండేపాడులో గ్రామ సచివాలయం వద్ద, 31 ఎ.గోపవరం, ముగ్గళ్లలో సచివాలయం, పంచాయతీ వద్ద జరుగుతాయన్నారు. రైతులు ఈ సదస్సులను ఉపయోగించుకోవాలన్నారు.

ఉండి : భూ రీసర్వేపై మండల వ్యాప్తంగా శనివారం నుంచి నిర్వహించాల్సిన గ్రామ రెవెన్యూ సదస్సులు వాయిదా పడినట్లు తహశీల్దార్ కావడి నాగార్జున తెలిపారు. తొలుత ఈ నెల 6 నుంచి నిర్వహిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల 13వ తేదీ మార్చడం జరిగిందని అప్పటి నుంచి నిరాటంకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మంత్రి అయినా.. అతి సామాన్యుడిలా..

24వ సారి మంత్రి నిమ్మల రక్తదానం

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆయన మంత్రి అయినా సామాన్యునిలా ఉంటారు. సేవా కార్యక్రమాలు చేస్తారు. ఆయనే జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. అంబేద్కర్ వర్థంతి సందర్భంగా 18 ఏళ్ల నుండి ధర్మారావు ఫౌండేషన్ ద్వారా రక్త దాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికి 101 శిబిరాలు నిర్వహించారు. శిబిరాలు నిర్వహించడమే కాకుండా ఆయనే స్వయంగా రక్తదానం చేస్తున్నారు. ఈ ఏడాది మంత్రి అయ్యారు కదా మీరెందుకులెండి అని అనుచరులు సూచించినా ఆయన అంగీకరించలేదు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి 24వ సారి రక్తదానం చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులను పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

బ్రాహ్మణచెర్వు, పొలమూరు రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఎంతోకాలంగా అధ్వానంగా ఉన్న మండలంలోని బ్రాహ్మణచెరువు - పొలమూరు రోడ్డు మరమ్మతు పనులు ఎట్టకేలకు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సుమారు రెండున్నర కిలోమీటర్లు పొడవు ఉన్న ఈ రోడ్డుకు అత్యవసర మరమ్మతుల కింద రూ.10 లక్షల నిధులతో గోతులు పూడ్చి, చిన్న కంకర, తారుతో రిపేరు చేస్తున్నట్లు ఆర్అండ్‌బి గ్రేడ్-2 ఇన్‌స్పెక్టర్ కండికట్ల ఆనందరావు తెలిపారు. ఈ రోడ్డులో ప్రయాణం చేస్తూ, ఇంతకాలం అవస్థలు పడిన ప్రజలు, వాహనదారులు రోడ్డు మరమ్మతుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

17 శాతం తేమ ఉండేలా రైతులు ధాన్యం ఆరబెట్టాలి

మండల వ్యవసాయ అధికారి జ్యోష్నిలా

ప్రజాశక్తి - పెనుమంట్ర

రైతులు ధాన్యంలోని తేమ శాతం 17 ఉండేలా ఆరబెట్టి కోవడం మంచిదని, అప్పుడే రైతు సేవా కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని మండల వ్యవసాయ అధికారి ఆదపా జ్యోష్నిలా చెప్పారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొత్తం మండలంలోని 12,150 ఎకరాల ఆయకట్టుకు గాను 6,400 ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయని తెలిపారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా 9,800 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని, రోజుకు సరాసరిగా 900 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం అమ్మిన వెంటనే క్వింటాల్‌కు 23 వందల రూపాయలు, 75 కేజీల బస్తాకు 1,725 రూపాయలు వంతున రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని ఆమె అన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

గ్రామాల్లో బాల్య వివాహాలపై, మహిళా చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ పీడీ డి.సుజాత రాణి అన్నారు. మున్సిపల్ మీటింగ్ హాల్‌లో శుక్రవారం కిశోరి వికాసం మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ యుక్త వయసులోని పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అలాగే లైంగిక వేధింపులపై బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ టి.లక్ష్మీకాంతం, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

ఆరు మోటార్ సైకిళ్లు స్వాధీనం

నేరాలు - ఘోరాలు

ప్రజాశక్తి - పాలకోడేరు

మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పాలకోడేరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.5.55 లక్షల విలువ చేసే ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్లను, దొంగను మీడియా ముందు ప్రవేశపెట్టి ఎస్ఐ మంతెన రవివర్మ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కోయలగూడెం శివారు శృంగవృక్షం వద్ద ఖాళీ స్థలంలో జోగ తేజ (19) దొంగతనం చేసిన మోటార్ సైకిళ్లను వద్ద ఉండడంతో సిబ్బందితో కలిసి తేజను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని నుండి ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మద్యం విక్రేతలు అరెస్టు

తణుకు: పాతపురంలో మద్యం బాటిల్స్, విక్రయం 'సిట్' చేస్తున్న మల్లాడి సూర్యనారాయణను తణుకు ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే పట్టణంలో పలు మద్యం దుకాణాల వద్ద కొన్ని బాటిల్స్ కొనుగోలు చేసి పట్టణంలో తిరుగుతూ అధిక ధరలకు అమ్ముతుండగా మరి కొందరిని ఎక్సైజ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠరెడ్డి తెలిపారు. గత మూడు రోజుల నుండి ఉభయగోదావరి జిల్లాల ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘాను పెంచామని, ఆ సమయంలో 3 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 33 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ బి.లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరసాపురం: మండలంలోని తుర్పుతాళ్లులో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు చేసి టి.కాశావలీని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ.ఎస్.రాంబాబు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు ఎమ్‌డి.జైనులాబ్దిన్, ఖాసీం పాల్గొన్నారు.

కోడి పందేలరాయుళ్లు అరెస్టు

నరసాపురం: చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని రూరల్ సిఐ జి.దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం నరసాపురం సిఐ కార్యాలయంలో పాలకొల్లు రూరల్ సిఐ జి.శ్రీనివాస్ కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని పాత నవరసపురం గ్రామంలోని శివారు ప్రాంతాల్లో చెరువుల వద్ద కోడి పందాలు నిర్వహిస్తున్నారని సమాచారం అందిందన్నారు. ఈ మేరకు ఆ శిబిరంపై మొగల్తూరు, యలమంచిలి, నరసాపురం పోలీసులతో కలిసి దాడి చేశామని తెలిపారు. ఈ దాడిలో 16 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.3,31,200 లక్షల నగదు, 23 కోళ్లు, 8 కోడి కత్తులు, 28 మోటార్ సైకిళ్లు, ఒక కారు, 17 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ఈ సమావేశంలో యలమంచిలి ఎస్ఐ కె.గుర్రయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి

ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

ఘనంగా అంబేద్కర్ వర్థంతి

ప్రజాశక్తి - వీరవాసరం

బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్ అని ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి ఎంపిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కిరణ్‌కుమార్, మాజీ ఎంపిపి వీరవల్లి చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు : అంబేద్కర్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆరిమిల్లి

గణపవరం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరి కుమార్‌రాజు అన్నారు. పిప్పరలో అంబేద్కర్ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళ్ల : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని మాజీ ఎంపీ కనుమూరు బాపిరాజు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతిని కాళ్లలో యూత్ నాయకులు, అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, కాళ్ల సర్పంచ్ బందా విజయపండు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య పాల్గొన్నారు.

పెనుగొండ : దళితపేటలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పెనుగొండ సర్పంచి నక్కా శ్యామలాసోనీ నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ శిల్పి అని మండల కార్యదర్శి షేక్ పాదుషా తెలిపారు. సిపిఎం పెనుగొండ గ్రామ కార్యదర్శి నాగిశెట్టి గంగారావు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, శీలం ఏసు, బొల్లోజు నేతాజీ, సర్పంచి సిద్ధాంతం, చింతపల్లి గనిరాజు, కప్పల రత్నరాజు పాల్గొన్నారు.

ఆచంట : అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే రాజ్యాంగాన్ని రచించారని సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్‌రావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఆచంట పెద్దపేటలో యూత్ నాయకులు, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఆచంట, కొడమంచిలి, కోడేరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం, వల్లూరు తదితర గ్రామాల్లో నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు అని తెలిపారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి కోట సరోజిని వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కుసుమే జయరాజు, ప్రజా సంఘాల నాయకులు పారుపల్లి యేసురత్నం, మట్ట చంటి, బీరా మధు, పారుపల్లి సుందరపాల్ పాల్గొన్నారు.

మొగల్తూరు : అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరు రామరాజు అన్నారు. ఎస్‌సి సెల్ నాయకులు డొల్ల రత్నంరాజు ఆధ్వర్యంలో మొగల్తూరులోని గాంధీ బొమ్మ సెంటర్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ ఛైర్మన్ నాయుడు రాంబాబు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, కత్తిమండ ముత్యాలరావు, విప్పర్తి వెంకటేశ్వర్లు, పాల రాంబాబు పాల్గొన్నారు.

పెనుమంట్ర : రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ప్రపంచంలో గొప్ప యుగకర్తగా నిలిచారని మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షులు కుసుమే వెంకటేశ్వరరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఆలమూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయనతో పాటు పలు సామాజిక వర్గ ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తేతలి రామారెడ్డి, కర్రి అయ్యప్పరెడ్డి, కడలి ఏడుకొండలు, గుర్రి శంకరం, ఎస్‌సి పెద్దలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జై భీమ్ యూత్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పోలీస్ ఐల్యాండ్, తాలూకా కూడలి, మసీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మసీద్ కూడలిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్స్, స్వీట్స్ అందజేశారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు దూలం విజయకుమార్ అధ్యక్షతన భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు దూలం విజయకుమార్, సిరిగినీడి విజయకృష్ణ, అద్దంకి విజయరత్నం, ఆర్ఎస్‌వి సోమేశ్వరరావు, దశరథ రామ్ పాల్గొన్నారు.

ఉండి : అణగారిన వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ప్రపంచ దేశాలకు దార్శనికుడు అని కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పాందువ్వలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాదాసి గోపి మాట్లాడారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, చినబాబు, రామకృష్ణ, పల్లయ్య, దేవదాసు, బుజ్జి, నాగేశ్వరరావు, మహేంద్ర పాల్గొన్నారు.

నరసాపురం : అంబేద్కర్ వర్ధంతిని న్యాయవాదుల సంఘం హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చేగొండి శ్రీరంగ మోహన బాలాజీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి రంపా పుల్లాజీ, కార్యదర్శి కురెళ్ల సోమశేఖర్, కోశాధికారి పూరిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. **వైసిపి** కార్యాలయంలో, పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంఎల్ఎ, వైసిపి అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు, డీన్ గంధం రామకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్స్ ఎస్.యాకోబు, చింతా సోమేశ్వరి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పెనుమంట్ర : మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎడిఆర్, ప్రిన్సిపల్ టి.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరం : రాజ్యాగాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన మహనీయులు అంబేద్కర్ అని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. స్థానిక కాలేజీలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి నిర్మలాకుమారి అధ్యక్షత వహించి మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లెక్చరర్లు సిహెచ్ చైతన్య, జి.వెంకటరావు, జి.వెంకటరమణ, శ్రీదీప పాల్గొన్నారు.

తణుకు : దేశానికి దిశ, దశ నిర్దేశించిన మహనీయులు అంబేద్కర్ అని ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తణుకులోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి పౌరుని గుండెచప్పుడు అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తణుకు మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఇ బివి రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు పంచాయతీ ఉచ్చింత కాలువ సమీపంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు శుక్రవారం విరాళం అందించారు. గ్రామానికి చెందిన నాయకుడు ఆదూరి సాంబమూర్తి ఆలయ అభివృద్ధికి రూ.50 వేల నగదు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 167/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

పజ్జూరి హిమబిందు అండ్ అనదర్ ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్2

D-1: పజ్జూరి హిమబిందు, W/o.ప్రసాద్, డోర్ నెం. 3-106, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, డోర్ నెం. 4-129, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 11-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 06-12-2024 సెల్: 98662 59514

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE: CITY CIVIL COURTS AT :: HYDERABAD
M.V.O.P. No. 1401 of 2024

Between:
T. Ramya & others ....**Claimants**
AND
T.S.R.T.C & anothers
...Respondents/Respondents

NOTICE

To
Venkateswara Rao, S/o. P.Ramana, aged: Major, Occ: Driver, R/o. TSRTC 2nd Ward, Kovuru, West Godavari- 534350. (Driver of the RTC Bus bearing no AP-28-Z-1886.
(Respondent No.3)

Please take notice that the above-named claimant have filed the case against you for grant of compensation on account of death of late T. Kishore in a motor vehicle accident.

That the above case is posted to 17-12-2024 at 10.30 a.m., for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence, as per law.

(BY ORDER OF THE COURT)
T. VISHWARUPA CHARY
ADVOCATE
101, 1st Floor, Harikrishna Residency, H.No.11-10-1/A, Vijayapuri Colony, Road No. 1, Kothapet, Hyderabad- 35.

మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆచంట

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు విద్యా బోధన మెరుగుపర్చేందుకు మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఇఒ-2 పి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధనలో నాణ్యతను మెరుగుపర్చడంతో పాటు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈ నెల 7వ తేదీన మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో 57 ప్రయిమరీ 3 అప్పర్ ప్రయిమరీ, 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, మొత్తం 68 ప్రభుత్వ పాఠశాలలో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సమగ్ర వివరాలతో కూడిన హెూలిస్టిక్స్, ప్రోగ్రెస్ కార్డులు, విద్యార్థుల ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు.

నరసాపురం: ప్రభుత్వ పాఠశాలల మెగా పేరెంట్స్ టీచర్స్ మేళాకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఎంఇఒ పి.పుష్పరాజ్యం తెలిపారు. మామిడిఆకులు, అరిటాకులతో స్కూళ్లను సుందరంగా ముస్తాబు చేశారు. శనివారం స్కూల్ ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని విద్యార్థులకు తెలిపారు. ఇటు పట్టణంలోని లెనిల్ హైస్కూల్లో జరిగే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నాగరాణి, డిఇఒ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఏర్పాట్లను డిఇఒ నారాయణ, ఎంఇఒలు పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్లు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, సిఆర్‌పి వసుంధర పాల్గొన్నారు.

సమయానికి విధులకు హాజరవ్వాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరంలోని మూడో డివిజన్‌లో కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి మస్తర్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది అందరూ ఉదయం 5 గంటలకు సక్రమంగా విధులకు హాజరయ్యేలాగా చర్యలు తీసుకోవాలని, విధులకు హాజరు కానీ వర్కర్లను ఆబ్సెంట్ వేయాలని సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు, శానిటరీ మేస్త్రీలకు ఆదేశాలు జారీ చేశారు.

జగన్‌ను కలిసిన కోడె యుగంధర్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

వైసిపి సీనియర్ నాయకులు, పట్టణ మాజీ అధ్యక్షులు కోడే యుగంధర్ గురువారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు శుక్రవారం తెలిపారు. జగన్ ముందుగా యోగక్షేమాలు అడిగారని, ఈ ప్రభుత్వంలో కార్యకర్తలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయితే ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలన్నారు. తాను అండగా నిలబడతానని ఎవరూ అధైర్య పడొద్దని తెలిపారు.

పుస్తకాలపై ఇంకా జగన్ చిత్రం..!

ప్రజాశక్తి - నరసాపురం

అంగన్‌వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సిబ్బంది ప్రతి నెలా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారు. ఈ పరీక్షల్లో భాగంగా విద్యార్థులు వ్యక్తిగత వివరాలు, ఎత్తు, బరువు ఇతర ఆరోగ్య వివరాలు, అంగవైకల్య లక్షణాలు, చికిత్స వంటి వివరాలు ఒక బుక్‌లో నమోదు చేస్తారు. ఈ బుక్స్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బొమ్మతో ప్రచురించబడ్డాయి. కూటమి ప్రభుత్వం వచ్చి 5 నెలలు పూర్తయినా బుక్స్‌పై జగన్ చిత్రం రావడంతో సిబ్బంది అయోమయంలో పడ్డారు. నరసాపురంలోని లెనిన్ హై స్కూల్లో ఈ నెల 7వ తేదీన జిల్లా మెగా పేరెంట్స్,టీచర్స్ మీట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొనున్నారు. అయితే ఈ బుక్స్ చూసి ఎక్కడ ఆగ్రహం వ్యక్తం చేస్తారో అని వైద్య సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా బుక్స్ మారలేదు. ఐదు రోజులుగా వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో కూర్చుని పిల్లలకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో కూడా పిల్లలను స్కూల్‌కు పిలిపించి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

రోడ్డు పక్కన చెట్ల తొలగింపు

ప్రజాశక్తి - మొగల్తూరు

ముత్యాలపల్లి గ్రామంలో రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల తొలగింపు పనులను పంచాయతీ పాలకవర్గం చేపట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించడం లేదు. కచ్చా డ్రెయిన్లు ఏర్పాటు చేయడం లేదు. దీంతో గ్రామంలో పారిశుధ్యం క్షీణించింది. సమస్య పరిష్కారానికి పంచాయతీ చర్యలు చేపట్టింది. రహదారి పక్కన కచ్చా డ్రెయిన్లను యంత్రంతో ఏర్పాటు చేస్తున్నారు. చెట్లను తొలగిస్తున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచి అడ్డాల సూరిబాబు, మాజీ సర్పంచి కర్రి వీరాస్వామి, కొల్లాటి ములస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా కళాకారుడు ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డికి ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. స్థానిక సిఐటియు కార్యాలయంలో సుబ్బారెడ్డి చిత్రపటానికి ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు చైతన్య ప్రసాద్ షేక్ వలీ పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ కోసం కాదు ప్రజల కోసం అని చెప్పిన ప్రజా నాట్యమండలి నినాదానికి జీవితాంతం ప్రజా కళలకు అంకితమై పనిచేశారన్నారు. కళ అనేది కాసులకు అమ్ముడు పోయేది కాదని, ప్రజల కష్టసుఖాల నుంచి పుట్టిందని తెలిపారు. ప్రజలను చైతన్యవంతం చేయడానికి పనిచేస్తోందని, అలాంటి ప్రజా కళలను రూపొందించడంలో సుబ్బారెడ్డి సిద్ధహస్తుడన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వాసుదేవరావు, ఆంజనేయులు ప్రజానాట్యమండలి నాయకులు రంగ, వైకుంఠ రావు పాల్గొన్నారు.

ఎస్‌కెఎస్‌డి విద్యార్థినుల హవా

ప్రజాశక్తి - తణుకు

ఈ నెల 5వ తేదీన రాజమండ్రిలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ సౌత్‌జోన్ యోగా సెలక్షన్స్ వద్ద ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల యుజి, పిజి (అటానమస్) తణుకు విద్యార్థినులు నాలుగు స్థానాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు.లక్ష్మీసుందరీబాయ్ తెలిపారు. ఈ సందర్భంగా సుందరీబాయ్ మాట్లాడుతూ బి.భవానీప్రసన్న (ప్రథమ), బి.నాగలక్ష్మీదుర్గ (ద్వితీయ), కె.జ్యోతి(ఐదు), ఎ.సౌమ్య నాగవల్లి (ఆరు) స్థానాలు సాధించారని తెలిపారు. ఎంపికైన వారు భువనేశ్వర్‌లో కిట్టీ యూనివర్సిటీలో ఈ నెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ జరగబోయే సెలక్షన్స్‌లో సౌత్‌జోన్ పాల్గొంటున్నారని తెలియజేశారు. వారిని కళాశాల వ్యవస్థాపక సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, యోగా ఇన్‌స్ట్రక్టర్ జి అన్నపూర్ణ, సిబ్బంది అభినందించారు.

మత్స్యసహకార సంఘం కార్యవర్గ ఎన్నిక

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని కోమటితిప్ప మత్స్య సహకార సంఘం ఎన్నికలు జరిగాయి. భీమవరం మత్స్యశాఖ అభివృద్ధి అధికారిని లావణ్య ఆధ్వర్యంలో ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షునిగా కొప్పాడ బాలకృష్ణ ఉపాధ్యక్షులుగా తిరుమల పూర్ణచంద్రరావు, కార్యదర్శిగా కొల్లాటి ఏసురాజు, డైరెక్టర్లుగా కొల్లాటి సురేష్, కృష్ణ భగవాన్, ప్రభాకర్, వెంకట సుబ్బారావు, వాతాడి కుమార్‌స్వామి, తమ్ము వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. వారికి ఎన్నికల అధికారి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి అల్లూరి రంగరాజు, సొసైటీ మాజీ వైస్ ఛైర్మన్ కొల్లాటి రాంప్రసాద్, తిరుమాని చక్రవర్తి ఉన్నారు.

15 నాటికి దాళ్వా నారుమడులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - నరసాపురం

ఈ నెల 15వ తేదీ నాటికల్లా రైతులు దాళ్వా నారుమడులు పూర్తి చేయాలని నరసాపురం వ్యవసాయశాఖ ఎడిఇ డాక్టర్ అనిల్ కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్‌బి.చర్లలో దాళ్వా నారుమడులను పరిశీలించారు. సార్వా కోతలు పూర్తవ్వగానే రైతులు త్వరితగతిన దాళ్వా నాట్లు వేసుకోవాలన్నారు. వెదజల్లే పద్ధతుల ద్వారా సాగు చేయడం వల్ల పది రోజులు ఆదా అవుతుందన్నారు. శాస్త్రవేత్తలు సూచించిన 153, 1156, 121, ఎంసిఎం 100 రకాల విత్తనాలు రైతులు సాగు చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధి చేసిన తరువాతే సాగు చేయాలన్నారు. ఆమె వెంట సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండొచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి సూచించారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రం యాగర్లపల్లి పరిధిలో 14, 19, 24వ వార్డుల్లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే అవగాహన కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ప్రజలందరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకొని వారానికోసారి ఫ్రైడే డ్రైడే పాటించినట్లయితే దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యకర్తలు ప్రశాంతి, జయభారతి, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

G.T.P. COLLEGE OF EDUCATION FOR WOMEN
(Approved by NCTE & Affiliated to Adikavi Nannaya University)
Dirusumarru Road, BHIMAVARAM - 534 201, W.G. Dt., (A.P.)
Phone No. : 08816-233455 Website: www.gtpcollege.org

ADMISSION INTO B.Ed. "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for **B.Ed** course Under Management Quota & Spot admission for the Academic year 2024-2025.

College Status : **Non Minority**
Intake : **50**

COLLEGE VACANCY POSITION :

Category A Left over Seats (Spot) : **22 + 5 (EWS)**
Category B Seats Under Management Quota : **12**

Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, and 40% for BC, SC,ST with or without Ed.Cet-2024.

Photo Copies : SSC, Intermediate Marks, Degree or P.G Marks Lists.O.Ds, Study Certificates(10th to Degree) and Caste Certificate, TC should be submitted to the college office by Personally between 10.00 A.M. to 4.00 P.M. on or before 13-12-2024.

Cell : 98483 81071, 83318 51214, 98482 33933
MENTEY RAM MANOHAR, B.E.
Secretary & Correspondent

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
B.ED.SE (HEARING IMPAIRMENT), ELURU
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannayya University)
Parivarthan Spl. School for the Hearing Impaired
Datta Ashram Road, Srinagar, 2nd Lane, Santivarapupeta, Eluru - 534003
Ph. No.08812-222295, 9491220349, 9948600642

ADMISSION B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (HI) Course under Management Quota & Spot Admission for the year 2024-25.

College Status : Non-Minority
Intake : 30

College Vacancy Position

Category A Left over Seats (Spot) : **23 + 3 (EWS)**
Category B Management Quota : **7**

Eligibility: Bachelor Degree or P.G. with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet-2024.

Photo Copies: SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the College Office by personally between 10 AM to 4 PM on or before 13-12-2024.

- S.P. Reddy, Executive Director and Correspondent

పురపాలక సంఘ కార్యాలయం, జంగారెడ్డిగూడెం

ఆర్.ఓ.సి.నెం. /2024/ఎస్1 తేది.06-12-2024

ప్రకటన

స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రాలో బాగంగా మన జంగారెడ్డిగూడెం పట్టణాన్ని స్వచ్ఛ ఆరోగ్య జంగారెడ్డిగూడెంగా మార్చటానికి ప్రయత్నంలో భాగంగా బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని అలా చేసిన ఎడల 100/-రూపాయలు జరీమాన విధించబడునని కమీషనర్ జంగారెడ్డిగూడెం పురపాలకసంఘం వారు ఆదేశించియున్నారు.

కమీషనరు,
జంగారెడ్డిగూడెం పురపాలక సంఘము